01ATP21F_01ATP21F.qxd 21-10-2024 PM 11:17 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు : 04


# గత పాలకుల పాపాలు ఉరవకొండ ప్రజలకు శాపాలయ్యాయి..!

-నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు

-ఉదిరిపికొండ-ఉరవకొండ కొత్త పైప్‌లైన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తున్నాం

-ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చి తీరుతా

- మంత్రి పయ్యావుల కేశవ్



పీఏబీఆర్ డ్యాంలో నీటిని పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గత పాలకుల పాపాలు ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు శాపాలయ్యాయని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలు శుద్ధమైన తాగునీటికి కూడా నోచుకోక పక్షం, నెల రోజులకు ఒకసారి నీటి సరఫరాతో అష్టకష్టాలు పడ్డారని వాటన్నింటినీ దూరం చేసి ప్రజలకు క్రమం తప్పకుండా శుద్ధమైన తాగు నీటిని అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం మంత్రి ఉరవకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు తాగునీటిని అందించే పీఏబీఆర్ డ్యాంలోని శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి స్కీముల అమలును ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో అనువణువూ పరిశీలించారు. రెండూ స్కీముల నిర్వహణ అడుగడుగునా నిర్లక్ష్యానికి గురైన తీరును చూసి అవాక్కయ్యారు. అనంతరం ఉరవకొండ మండలంలోని ఇంద్రావతి గ్రామంవద్ద హంద్రీనీవా కాలువ డీప్‌కట్ వద్దకు చేరుకొని అక్కడి నుండి నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని రా వాటర్ సంప్‌కు హంద్రీనీవా నీటిని తరలించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించి అధికారులకు పైప్‌లైన్ తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలను మ్యాప్ ద్వారా వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్, సత్యసాయి డీఈఈ రామారావు, రాయదుర్గం డీఈఈ శ్రీనివాసులు, ఉరవకొండ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఐజయ్య, మంజునాథ్, ముజామిల్, నాగదివ్య, హర్షవర్ధన్, దాక్షాయణి, సత్యసాయి ఏఈ భార్గర్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, వి.సుంకరత్నమ్మ, నెట్టం రాంబాబు, శ్రీరాములు, బోసు, సుధాకర్, సుంకన్న స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**శ్రీరామిరెడ్డి, సత్యసాయి స్కీములను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు**

ఉరవకొండ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు తాగునీటిని అందించే పీఏబీఆర్ కేంద్రంగా నడిచే శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి స్కీములను గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని రా ష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వాపోయారు. హంద్రీనీవా కాలువ ఇంద్రావతి డీప్‌కట్‌ను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మిగతా 3లో...

# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనివ్వాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్
- సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అనంత కలెక్టరేట్ ఎదుట ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నేత మాజీ ఎమ్మెల్యే గఫూర్



జిల్లా కలెక్టర్ కలిసిన సిపిఎం జిల్లా నేతలు

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించానలి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముందు సంగమేష్ సర్కిల్ నుంచి క లెక్టరేట్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన ధర్నాలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ పాల్గొని ప్రసంగించారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట నిర్వహణ అధ్వానంగా మారిందని విమర్శించారు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను దశాబ్ద కాలమైన ఎపూర్తి చేయకుండా ఈ పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అదే విధంగా హంద్రీనీవా వెడల్పు చేస్తామని హామీని విస్మరించారని దుయ్యబట్టారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కేటాయించక పోవడంతో రాబోయే రోజుల్లో సాగునీటి లక్ష్యత మరింత తగ్గిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూటమిగానూ ఉన్నాయి. కాబట్టి రాయలసీమ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు రూ.10వేల కోట్లు అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశ్యారు. ఈ జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక మంత్రిగానూ ఉన్నారని గుర్తు చేశారు. ఆయన చొరవ చూపి అనంతపురం జిల్లా సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం బాషా ధర్నాకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణను 14 ఏళ్ల అయినా పూర్తి చేయకపోవడం సిగ్గ చేటని విమర్శించారు. ప్రతి ఎకరానికి సాగునీటిని అందిస్తామని ఎ న్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబుళు మాట్లాడుతూ.. 2008లో చేపట్టిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ ఇప్పటికీ పూర్తవలేదని తెలిపారు. నిధులు కేటాయిం చకపోవడంతో పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ సాగునీటికై పోరాటం ఇంతటితో మిగతా 3లో...

# దేశ సమగ్రతను కాపాడడంలో పోలీసుల సేవలు ఎనలేనివి









అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్.రాజు

పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

దేశ సమగ్రతను, శాంతి భద్రతలను కాపాడడంతో పోలీసుల సేవలు ఎనలేనివని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా ఎస్పి వి.రత్నలు కొనియాడారు. సోమవారం ఉదయం 07:30 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ వారోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న పుట్టపర్తి సివిల్ కోర్టు జడ్జిలు రాకేష్, శైలజలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, దేశం, సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, దేశ రక్షణ, సమాజ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పండుగలు, వేడుకలలో మన మందరం సంతోషంగా పాలు పంచుకునే సమయంలో పోలీసులు తమకుటుంబాలను వదిలి మన రక్షణలో లీనమౌతుంటారని అలాంటి పోలీసుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. 1959 అక్టోబర్ 21న లడక్ నందు పోలీసులు అతితక్కువ సంఖ్యలో ఉండి కూడా చైనీయులతో పోరాడి 10 మంది అసువులు బాసి దురక్రమణదారులను తిప్పకొట్టారని, అప్పటి నుండి ఈ పోలీస్ సంస్మరణ వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేక సంఘటనలలో విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన పోలీసులందరికీ పేరుపేరునా స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామన్నారు. దేశ రక్షణలో 2023-24 సంవత్సరంలో దేశవ్యాప్తంగా మిగతా 3లో...

# పోలీసుల సేవలు మరువలేనివి : జిల్లా జడ్జి జి.శ్రీనివాస్



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ దృశ్యాలు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పోలీసుల సేవలు మరువలేనివని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనివని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అనంతపురం రేంజి డిఐజి, జిల్లా ఎస్‌పిలు, జిల్లా కలెక్టర్, ప్రముఖులు, అధికారులు సోమవారం పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులను స్మరించుకుంటూ పుష్పగుచ్చం వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ పోలీసులు లేని సమాజం ఊహించుకోలేమన్నారు. ప్రజలకు కష్టం వస్తే పోలీసులు అక్కడికి చేరుకుని వారి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. నేడు ప్రజలు, సమాజం కోసం పోలీసు వ్యవస్థ ఏర్పాటై ప్రజల బాధలను తీర్చుతున్నారన్నారని ఆయన పేర్కొన్నారు.

**పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత**

కుటుంబ పెద్దదిక్కు కోల్పోయామని అధైర్యపడకండి మీకు అండగా పోలీసుశాఖ వుంటుందని డిఐజి, ఎస్‌పిలు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు భరోసా ఇచ్చారు. పోలీసు అమరవీరుల మిగతా 3లో...

# ప్రజా శ్రేయస్సు కోసమే మంత్రి సవిత ఆరాటం

- మంత్రి ఎదుగుదల చూసి ఓర్వలేకనే విమర్శలు- మంత్రి ప్రతిష్ట దిగజార్చేందుకే కుట్ర

- వైసీపీ నాయకులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి - పార్టీలో వర్గ విభేదాలు లేవు- విలేఖర్ల సమావేశంలో కూటమి నాయకులు స్పష్టం



విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న కూటమి నాయకులు

పెనుకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, జౌలి చేనేత శాఖా మాత్యులు ఎస్.సవిత అహర్నిశలు కృసి చేస్తున్నారని కూటమి నాయకులు స్పష్టం చేశారు. పట్టణంలోని మంత్రి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు.

గ్రామాలలో సీసీరోడ్ల నిర్మాణాలు ఎన్టీఆర్ గృహాలు త్వరితగతంగా పూర్తి చేయడం, బీసీ సంక్షమ్ర పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నారన్నారు. నాలుగు నెలల కాలంలోనే మంత్రి సవితకు విశేష ప్రజా ఆదరణ లభించడంతో ఆమెకు గిట్టని వ్యక్తులు ఆమెపై పరోక్షంగా ఆమెపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆమె ప్రతిష్టను దిగజార్చాలని మీడియా ద్వారా కుట్రలు పొందుతున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన నిలిచిన ఆమెను దుష్ట శక్తులు ఏమీ చేయలేరని సవాళ్ల విసిరారు. పార్టీలో ఎలాంటి వర్గలు లేవని స్పష్టం చేశారు. పీల్డ్ అసిస్టెంట్ల, స్టోర్ డీలర్ నియమకంలో పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లామన్నారు. మద్యం టెండర్లలో కూడా పారదర్శకంగా వ్యవహరించామన్నారు. తెలుగుదేశం ఎపార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తి అయినప్పటికి వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు దౌర్జన్యాలు ఏకంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే అభివృద్ధి పనులు నిధులలో గుడ్‌విల్ తీసుకోవడం జరిగిందన్నారు. గుడ్‌విల్ తీసుకోవడం వల్ల పనులో నాణ్యత తగ్గే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. ఇది ఇలా ఉండగా పార్టీలో ఎంపి బీకే పార్థసారథి, మంత్రి సవిత వర్గాల మధ్య బహిరంగంగా ఇటీవల పట్టణంలో ఎక్సైజ్ స్టేషన్ ముందు మద్యం టెండర్ల దాఖలు విషయంలో బహిరంగంగా జరిగిన ఉద్రిక్తలు, అభివృద్ధి పనుల నిధులలో గుడ్‌విల్ తీసుకోవడం, వైయస్ఆర్‌సిపి కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యాల కొనసాగుతుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం, మంత్రి సవిత ప్రతిష్టకు పరోక్షంగా దెబ్బతీస్తేన్న వ్యక్తులు ఎవరు? వంటి విషయాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు కూటమి నాయకులు తగిన సమాధానం ఇవ్వలేకపోయారు. విలేఖరులు ప్రశ్నలు అడుగుతూ ఉండగా, హడావుడిగా సమావేశాన్ని ముగించారు. అంతకు ముందు విలేఖర్ల సమావేశంలో ఒక తంపుడు ప్రసంగాలు ఇచ్చిన నాయకులు విలేఖరులు ప్రశ్నించగా కూటమి నాయకులు ఖంగు విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు మాధవ నాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మాజీ ఎంపిపిలు వెంకటరాముడు, కే.శవయ్య, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి పరిగి బాలాజీ, పార్టీ పెనుకొండ మండల కన్వీనర్ సిద్దయ్య, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన నాయకులు కుమార్, నియోజకవర్గం పరిధిలోని రొద్దం, పరిగి, గోరంట్ల, సోమందేపల్లి, పెనుకొండ మండలాలకు చెందిన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమే

- పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు
- పోలీసులు త్యాగాలు ఎప్పటికీ మరువలేం : ఎమ్మెల్యే దగ్గుపాటి



గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు





పోలీసు అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో జిల్లా జడ్జి శ్రీనివాసులు, డిఐజి షిమోషి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్‌లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1959లో మన దేశ సరిహద్దుల్లో చైనాతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలు నిర్వహించుకుంటామన్నారు. కేవలం అదొక సంఘటనలోనే క ఆకుండా తరచూ అసాంఘీక శక్తులతో పోరాడే సమయంలో ఎంతో మంది పోలీసులు కోల్పోతున్నామని అన్నారు. అలాంటి వారి కుటుంబాలకు మనం ఎంత చేసినా తక్కువేనని ఆయన అభిప్రాయ పడ్డారు. సమాజంలో అత్యంత కష్టం. ప్రాణాలకు తెగించి చేసే ఉద్యోగం పోలీస్ వృత్తి మాత్రమేనని అన్నారు. పోలీసులకు విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఉంటాయని, వారికి ప్రజలంతా సహాకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులుకు మా సహకారం ఎప్పటికీ ఉంటుందని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏఎస్పి రమణమూర్తి, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య కేసులో హరిజన రుద్రేష్‌కు యావజ్జీవ శిక్ష, మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

- రెండు శిక్షలు ఏకకాలంలో అమలవుతాయని జిల్లా జడ్జి తీర్పు



హత్యకు గురైన మహిళ (ఫైల్‌ఫోటో)



శిక్ష పడిన హరిజన రుద్రేష్

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

ఓ మహిళ దారుణహత్య కేసులో మూడేళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. అనంతపురం జిల్లా, కంబదూరు మండలం, కదిరి దేవరపల్లి గ్రామానికి చెందిన హరిజన రుద్రేష్ సన్/ఆఫ్ లక్ష్మినారాయణ అను వ్యక్తికి, విజయలక్ష్మి అనే మహిళ దారుణ హత్య కేసులో ఐపిసి సెక్షన్ 302 కింద యావజ్జీవ కఠిన కారాగారా శిక్ష విధిస్తూ 25వేలు ఫైన్ విధించారు. సెక్షన్ 404 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, అయితే ఈ శిక్షలు ఏక కాలంలో అవులావుతాయని తీర్పులో పేర్కొంటూ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే, హరిజన రుద్రేష్ అను వ్యక్తి ఎం.ఎ(ఇంగ్లీష్) చదివాడు. అతని భార్య పార్వతి కూడా బిఇడి చదివింది. ఇద్దరు కళ్యాణదుర్గంలో ట్యూషన్స్ చెప్పుకుంటూ వచ్చే ఆధ్యాయంతో జీవనం చేస్తున్నారు. ఒక రోజు రుద్రేష్ ఫోన్‌కు రాంగ్‌కాల్ వచ్చింది. ఆ ఫోన్ చేసింది విజయలక్ష్మి, ఆమెకూ వివాహమైంది. భర్త ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆమె కూడా టిటిసి చదువుతోంది. వారికి ఒకటిన్నర సంవత్సరాల గల బాలుడు ఉన్నాడు. ఆ బంధాలన్నీ మరచి, హరిజన రుద్రేష్‌తో రాంగ్‌కాల్ ద్వారా పరిచయమై ఒకరికొకరు మాటామాటా కలిపి, ఆ తర్వాత వాట్సాప్‌లో సందేశాలు, అశ్లీల ఫోటోలు పంపుకోవడం, అలా.. అలా.. వారి పరిచయం అక్రమ సంబంధం వరకు దారి తీసింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఆ తర్వాత విజయలక్ష్మి నేను భర్తను వదిలి వస్తా, నీవు నీ భార్యను వదిలిరా.. మనమిద్దం పెళ్లి చేసుకుందాం అంటూ డిమాండ్ చేయడం జరిగింది. అశ్లీల ఫోటోలను, సందేశాలను అర్ధరాత్రి సమయాల్లో కూడా పంపుతుండడం వలన, వాటిని రుద్రేష్ భార్య చూడడం వలన వారి కుటుంబంలో తరచూ గొడవలు జరగడం, చివరకు రుద్రేష్‌లో అతని భార్య విడిపోయే పరిస్థితి వచ్చింది. మరోవైపు విజయలక్ష్మి నీవు నీ భార్యని వదిలి రాకపోతే నీవు పంపిన వాట్సాప్ మెసేజ్‌లు, ఫోటోలు పోలీసులకు ఇచ్చి నీ పైన కేసు పెడతాను అని బెదిరించేది. అందువల్ల రుద్రేష్ మ ఆనసిక సంఘర్షణకులోనై ఎలాగైనా విజయలక్ష్మిని తుద ముట్టించాలని నిర్ణయించుకొన్నాడు. అంతలో సెప్టెంబర్ 4వ తేది 2018 సంవత్సరం విజయలక్ష్మి, రుద్రేష్‌కు ఫోన్ చేసి, 5-9-2018 తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేను ఇంటి ను ంచి బయటకు వస్తున్నానని, రుద్రేష్‌ను కూడా అనంతపురంకు రమ్మని చెప్పింది. రుద్రేష్ కూడా ఇదే అదునుగా భావించి ఆమె చెప్పినట్లుగా ఐదో తేది ఉదయం 10 గంటలకు అనంతపురం చేరుకొని, ఆ తర్వాత ఇద్దరూ కలిసి అనంతపురం నుంచి రుద్రేష్ స్కూటీలో బయల్దేరి, ఉదిరిపికొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట వద్దకు చేరుకున్నాడు. అక్కడ ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకొని, విజయలక్ష్మిని చంపాలని పథకం వేసుకున్న రుద్రేష్ అక్కడ ఆమె గొంతుకు ఆమె చున్నీతోనే గట్టిగా బిగించి, ఊపిరాడకుండా చేసి, ఆ తర్వాత అక్కడే ఉన్న ఒక బండరాయి తలపై వేసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ఆ తర్వాత ఆమె ఒంటిపై ఉన్న నగలను తీసుకొని పోయి, అదే రోజు కళ్యాణదుర్గం ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టుపెట్టి, లక్ష రూపాయలు లోన్ తీసుకొని, అదే రోజు తన భార్య పార్వతికి బంగారు షాపులో నల్లపూసల దండకు 30వేలు అడ్వాన్స్ కట్టి ఆర్డర్ ఇచ్చాడు. మరుసటి రోజు ఎల్ఈడి టివి కొనుకున్నాడు. విజయలక్ష్మి భర్త, తన భార్య స్కూల్‌లో ఫంక్షన్ ఉందని చెపి ్పపోయి, తిరిగి రాలేదని అదే రోజు అనంతపురం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే విజయలక్ష్మి మృతదేహం రెండు రోజుల తర్వాత ఉదిరిపి కొండ శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట దగ్గర బయటపడింది. ఆ తర్వాత తీగలాగితే డొంక కదిలింది మిగతా 3లో...

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

- ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటున్న టిడిపి - మీ చేతుల్లోనే నా భవిష్యత్తు : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేద్దామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ హాజరయ్యారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. మీ అందరి ఆశీర్వాదంతోనే నేను ఈ స్థానంలో ఉన్నానని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పార్టీ గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్త భవిష్యత్తుకు తోడుగా ఉంటానని ఆమె తెలిపారు. రాష్ట్రంలో గత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం 3వ స్థానంలో నిలిచిందని ప్రస్తుతం సభ్యత్వ నమోదులో మీ అందరి సహకారంతో రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యకర్తలకు ఏదైనా ఇ బ్బంది ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని, తాను అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అండగా ఉండేందుకు నారా చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల ప్రమాద భీమా, కార్యకర్తలు మరణిస్తే వారి మట్టిఖర్చులకు 10వేలు అదనంగా ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, అంతేకాకుండా సభ్యత్వం నమోదైన వారి కుటుంబంలోని పిల్లలకు, విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, శాలిని, పర్వతనేని శ్రీధర్‌చౌదరి, ఆలం వెంకట నరసనాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిసి బాబు, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సి.వెంకటేష్, ఆకులేడు నాగభూషణం, నాగముని, కాయల రమణయాదవ్, బండి వెంకట నారాయణ, మట్లగొంది అనిల్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రీ సర్వేచేసిన గ్రామ భూముల్లో గ్రామ సభలు

### - తహాశీల్దారు షర్మిల

బెలుగుప్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త



గ్రామ సభలు నిర్వహిస్తున్న తహాశీల్దారు

మండల పరిధిలో ఆవులన్న, గుండ్లపల్లి గ్రామాల్లో రీ సర్వే చేసిన గ్రామ భూములపై గ్రామ సభలు సోమవారం తహాశీల్దారు షర్మిలా, రీ సర్వే తహాశీల్దారు సురేఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలు ఇచ్చిన వారిని త్వరలో పరిష్కరిస్తామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ సభల ద్వారా పరిష్కరిస్తామని ఆ గ్రామ రైతులకు, పెద్దలకు తెలియజేశారు. అందులోభాగంగా తహాశీల్దారు మాట్లాడుతూ.. ఈ రీ సర్వేలలో కొంత మంది రైతులకు పొలం విషయంలో ఒకరి నుంచి ఇంకొకరికి వెళ్లిందని అలాంటివి కూడా పరిష్కారం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రభాకర్, రెవెన్యూ కార్యదర్శి వెన్నెల, పంచాయితీ సర్పంచు పురుషోత్తం, ఆవులన్న సర్పంచు రామ్మోహన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

బెలుగుప్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలో సీర్తి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆగ్రామ వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు కూడా నిర్వహించారు. ఆ గ్రామ వాల్మీకులు మహిళలు దీపారాధనతో వెళ్తూ సంతోషంతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో వాల్మీకులు పాల్గొన్నారు.

## రైతుల రీసర్వే సమస్యలు పరిస్కారానికే గ్రామసభ తహాశీల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త,


రీసర్వే గ్రామసభలో మాట్లాడుతున్న తహాశీల్దార్

రైతుల రీసర్వే సమస్యలు పరిస్కారానికే గ్రామసభ నిర్వహించడం జరిగిందని తహాశీల్దార్ సుమతి అన్నారు. మండంలోని ఎరడికెర,చెలిమేపల్లి గ్రామాలలో గతంలో జరిగిన రీసర్వేపై గ్రామసభలు కార్యక్రమంలో తహాశీల్దార్ సుమతి మాట్లాడుతూ గ్రామాలలో రీసర్వేద్వారా రైతులు జాయింట్ యల్‌పియంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారదిశగా గ్రామసభద్వారా రైతుల వినతులు పరిష్కరించాలని చేపట్టిన గ్రామసభలో రైతుల సమస్యలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్ఐ నాగిరెడ్డి,రీసర్వేడీటి మునీంద్ర,డివిజన్ సర్వేయర్ సుబ్రమణ్యం,విఅర్ఓలు లక్ష్మన్న,మల్లికార్జున, విలేజ్ సర్వేయర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త,


నట్టల మందు తాపుతున్న దృశ్యం

మండంలోని వేపులపర్తి, గోవిందయ్య దొడ్డి,సంతే కొవడాపురం గ్రామాలలో పశువైద్యాదికారి నవీన్ కుమార్ అదేశాల మేరకు సిబ్బంది గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులను అందించారు. గ్రామంలోని మేకల,గోర్రెల కాపరుల దగ్గ రకు వెళ్ళి నట్టల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధులు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధీర్, నవీన్, భానుప్రియ,ప్రియాంక, రమణానాయక్,గీతా.సుధ,జలీల్, కులశేఖర్, మంజుళ, గోపాలమిత్ర, లింగన్నగౌడ్, రామచంద్రప్ప, పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయురాలి హత్య ఘటనలో వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

కంబదూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఓ ప్రైవేట్ ఉపాధ్యాయురాలిని 2018 సంవత్సరంలో హత్య చేసిన ఘటనలో కంబదూరు మండలానికి చెందిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ అనంతపురం జిల్లా కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. కేసు బలమైన సాక్షాదారాలు ఉండటం వల్లనే నింధితునికి శిక్ష పడిందని పోలీసులు తెలిపారు.

## గుండె జబ్బు బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

శెట్టూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఆర్థిక సహాయం చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్

హృదయ సంబంధిత వ్యాధి బాధితుడికి సహృదయంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ ఆదుకున్నారు. వివరాల్లోకెళ్లి.. కుందుర్పి మండల కేంద్రానికి చెందిన శాంతరాజు హృదయ సంబంధిత వ్యాధితో నెలరోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్నారు. శాంతరాజు ఆరోగ్యం విషమంగా ఉన్నింది. నిరంతరం ఆయాసం వస్తూనే ఉంది. మందులు వాడిన కూడా ప్రయోజనం లేకపోయింది. కళ్యాణదుర్గంలోని ఓ ఆసుపత్రికి ప్రథమ చికిత్సకు వెళ్లగా బెంగుళూరులో ఆపరేషన్ చేయించుకున్న ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. శాంతరాజ్ కుటుంబం వద్ద చిల్లిగవ్వ లేక ఇంటికి వెళ్లడానికి బయల్దేరారగా కుందుర్పి గ్రామానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్, ప్రాణాపాయ స్థితిలో ఉన్న శాంతరాజు ఆరోగ్యం గురించి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్‌కు తెలపగా రాత్రికి రాత్రే బెంగుళూరు పంపించి చికిత్స చేయించడం జరిగింది. చికిత్సకు 35వేలు అవ్వగా శాంతరాజు చెల్లెలు అరుణకి పాఠశాల విరామ సమయంలో బద్దేనాయక్ రూ.20వేలు అందించి నేడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయించి శాంతరాజ్ ప్రాణాలను కాపాడారు. ఈ కార్యక్రమంలో మాకొడికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలిరేవు అక్రమణలపై చర్యలు తీసుకోండి

### - ఎస్సీ, ఎస్టీ, జేఏసి మండల అధ్యక్షుడు డాబా రమేష్

కంబదూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని చాకలిరేవు సమీపంలో పనులు చేపడుతున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు వంకలు, వాగులు ఆక్రమించుకుంటున్నారని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ దళిత గిరిజన సంఘాలు ఆరోపించాయి. ఈ మేరకు సోమవారం కంబదూరు తహాశీల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహాశీల్దార్ బాలకిషన్‌కు ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. వంకలు వాగులను ఆక్రమించుకుని భూములను కొనుగోలు చేసిన వ్యక్తులు ప్రభుత్వ భూములలో శ్రీగంధం మొక్కలను సాగుచేసేందుకు ప్రయత్నిస్తున్నారని అర్జీలోపేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని వారుమండిపడ్డారు. కాలువలను కప్పేసిఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో వర్షపు నీరు ఎక్కిడికక్కడే నిలిచిపోతుందని అన్నారు. అంతే కాకుండా కంబదూరులో రోడ్డుకి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడం తొలగించాలని కోరారు. కబ్జాకు గురవుతున్న కొండ పోరంబోకు భూములను రక్షించాలని తహాశీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. కావున సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షుడు డాబా రమేష్, ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు ఎరుకుల సుబ్బారాయుడు, రవి, వెంకటేషులు, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు బురదపాలు

శెట్టూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త


వర్షానికి బురదమయమైన రోడ్డు

శెట్టూరు మండలం, లక్ష్మంపల్లి, గత రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ వాహనదారులుకు వెళ్లేందుకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఎందుకు అనగా పంచాయితీ నిధులతో చెరువు మట్టిని రహదారులకు తోలడం జరిగింది. మట్టినైతే రహదారులకు వేశారు, కానీ దాన్ని చదును చేయడం మరిచిపోయారు. అటుగా వెళ్లేందుకు వాహనదారులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఇంతకు మునుపే రోడ్లు బాగున్నాయి. మట్టితోలి బురదమయం చేశారు అని ప్రజలు ప్రభాతవార్తతో తెలియజేశారు.

## ప్రయాణికులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

డి.హీరేహాళ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:


అదుపుతప్పి పక్కకు ఒరిగిన బస్సు

రాయదుర్గం నుండి కర్ణాటక రాంపురం మీదుగా బళ్లారికి వెళ్లే జగజ్యోతి ప్రైవేట్ బస్సు అదుపుతప్పి పక్కకు ఒరిగిన ఘటనలో ప్రయాణికులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి బళ్లారి నుండి రాయదుర్గంకు వస్తుండగా డి.హీరేహాళ్ మండల పరిధిలోని పాత హడగలి సమీపంలో మట్టి రోడ్డుపై ఈ ఘటన చోటు చేసుకుంది. ముందే వర్షం వచ్చి రహదారి గుంతల భయంతో అధ్యానంగా తయారై ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిన ఈ రహదారిపై మోటార్ సైకిల్ వాహనదారుడు బస్సు సమీపంకు రావడంతో బస్సు డ్రైవర్ తప్పించబోయిన ఘటనలో బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదానికి గురైన బస్సులో 20మంది ప్రయాణికులు ఉండగా ఎవరు ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారు.

## బాలికల విద్యాతోనే ఉజ్వల భవిష్యత్తు

డి.హీరేహాళ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:


విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆరోగ్య విద్య నిపుణులు కెంచే లక్ష్మీనారాయణ

బాలికల విద్యా తోనే ఉజ్వల భవిష్యత్తు యుక్త వయస్సులో బాలికలు ఉన్నతంగా విద్యాభ్యాసం చేయడం ద్వారా ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆరోగ్య విద్యా నిపుణుడు కేంచే లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలు నిర్మూలించాలని, లింగ వివక్ష లేని సమాజం నిర్మించాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధించాలని కోరుతూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు బాలికలంతా సంసిద్ధంగా ఉండాలని, చదువుకునే ఆర్థిక సాధాకారత సాధించిన తర్వాత వివాహం గురించి ఆలోచించాలని కోరారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారం అందిస్తే వివాహం చేస్తున్న పెద్దలను చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడానికి పెద్దలు సిద్దపడితే బాలికలు తిరస్కరించాలని ప్రశ్నించాలని కోరారు. లింగ నిర్ధారణ చట్టరరీత్యా నేరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు శాంతకుమారీ, ఎస్ఓ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్లో అమర వీరుల దినోత్సవం

రాయదుర్గం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న పోలీసులు

పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సోమవారం అమరవీరుల దినోత్సవాన్ని సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అమరవీరుల దినోత్సవం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. డిజిపి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల స్మారకార్థంగా పుష్పాంజలి ఘనటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అర్బన్ సీఐ జయనాయక్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు, దేశ భద్రతకు, ప్రజల రక్షణకు అమూల్యమైనవి అని కొనియాడారు. వీరి సాహసాన్ని సేవలను మనం ఎప్పటికి మరిచిపోకూడదని తెలిపారు. అంతకు ముందు అమరవీరులను స్మరిస్తూ జోహార్ పోలీస్ అమరవీరులకు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసుంధరదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కన్వీనర్ జయప్ప


వసుంధరదేవికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న మండల కన్వీనర్

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవిని లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, తదితరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా చిలమత్తూరు మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన వసుంధదేవిని వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రతి గ్రామంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి పాల్గొనడం హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు సమాజానికి ఆదర్శంగా ఉండాలి

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి తృతీయ సోహెన్‌రాజ్య పురస్కార్ పరీక్షా శిబిరం నాల్గవ రోజు సోమవారం కొనసాగింది. ఇందులో భాగంగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం ఆర్గనైజేషన్ సభ్యుల ఆధ్వర్యంలో క్యాడెట్లు పులమతి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన ఉద్దేశాలను ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ ఆర్గనైజేషన్‌లో వున్న క్యాడెట్లు క్రమశిక్షణ ఇతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. అనంతర కాలంలో దేశ రక్షణ కోసం ఈ క్యాడేట్లు బిఎస్‌ఎఫ్, తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్లు బాగా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశ నుండే దేశ రక్షణపై వీరికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ తండ్రి కరణం విజయరావ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ ఇతమైనటువంటి జీవితాన్ని గడిపేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందన్నారు. తన కుమారుడు రామానందన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు దాదాపు 200 మంది క్యాడేట్లకు భోజనాన్ని ఏర్పాటు చేయడం హర్షించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అశ్వర్థనారాయణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి నీరుగంటి గిరిధర్, నాయకులు ప్రభాకర్, ఆర్గనైజింగ్ టీం, పిడి రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈడిగ ఆదిమూర్తికి కాంగ్రెస్‌కు సంబంధం లేదు

### - ఆయన వైసిపి కార్యకర్త

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త


గతంలో వైఎస్ జగన్‌తో ఆదిమూర్తి సర్కిల్‌లో వున్న ఫోటో

ఇటీవల ధర్మవరంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న ఈడిగ ఆదిమూర్తికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని లేపాక్షి కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సదురుద్దీన్‌ఖాన్ తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ప్రచార నిమిత్తం హిందూపురానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఈడిగ ఆదిమూర్తి వైసిపి తీర్థం పుచ్చుకున్నారన్నారు. ఆనాటితో కాంగ్రెస్ పార్టీతో ఆదిమూర్తికి అనుబంధం తెగిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన బిజెపిలో మంత్రి సమక్షంలో చేకడం చేరాడన్నారు. ఈ సందర్భంగా ఆదిమూర్తి తాను కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. కానీ వైకాపా నుండి బిజెపిలో చేరాడే గానీ కాంగ్రెస్‌పార్టీనుండికాదని ఆయన ఖండించారు.

## పోలీస్ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కళ్యాణదుర్గం పోలీసులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త


పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద సోమవారం డిఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో పోలీసులు అమర వీరులకు సెల్యూట్ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవిబాబు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీసు అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని అన్నారు. పోలీసులు అందిస్తున్న సేవలను కొనియాడారు. పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.

## కోర్టు ఆదేశాల మేరకు మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

కోర్టు ఆదేశాల మేరకు మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని రాయదుర్గం టౌన్ దొమ్మర సంఘం ఉల్లిగమ్మ సంఘం ఎల్లమ్మ సంఘం వారు తహాసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా వారు మేమందరం రాయదుర్గం నియోజకవర్గం రాయదుర్గం పట్టణం నందు నివాసం ఉంటున్నామని, మాకు గతంలో సర్వే నెంబర్ 516/2లో 2.26విస్తీర్ణంతో 81మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోర్టు వారు ఆదేశాలు జారీ చేశారని, ఈ ఆదేశాల మేరకు మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టా అందించాలని తహాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దొమ్మర సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, లబ్ధిదారులు రామాంజినేయులు, ఎం.తిప్పేస్వామి, ఆంజినప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంటల రహదారిలో స్కూలుకు వెళ్లేందుకు విద్యార్థుల పాట్లు

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త


స్కూలుకు వెళ్లే రహదారి గుంటలు పడిన నీటితో బురదగా మారిన దృశ్యం

పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలకు వెళ్లే రహదారి వర్షం కారణంగా నీటి గుంటలమయంగా మారడంతో స్కూలుకు వెళ్లేందుకు సైకిళ్లపై వచ్చే విద్యార్థులు సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోందని తల్లితండ్రులు అవేదన వ్యక్తం చేసారు. ప్రమాదవశాత్తు నీటి గుంటల్లో పడిపోతే పుస్తకాలు, స్కూలు డ్రస్సులు తడిసిపోతే ఎలా అనే అవేదనలు వ్యక్తం అవుతున్నాయి. కనీసం స్కూలు యాజమాన్యంగాని, స్థానిక మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొల్లారమ్మ ఆలయ నిర్మాణానికి మెట్టు విశ్వనాథ్‌రెడ్డి విరాళం

గుమ్మఘట్ట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:


విరాళం అందిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

మండల పరిధిలోని బేలోడు గ్రామంలో నూతన నిర్మిస్తున్న శ్రీ కొల్లారమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకు రాయదుర్గం వైయస్‌ఆర్‌సీపీ నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి సోమవారం తన వంతు విరాళంగా రూ.1.40లక్షలను గ్రామ పెద్దలకు అందజేశారు. మండల పరిధిలోని విగ్రహాలకు, దేవాలయాల కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్యం అవుతూ ప్రజల నుండి మన్నపాలు అందుకుంటున్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెటున్ట గోవిందరెడ్డి మంరియు వారి కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు అమ్మవారి కృపకటాక్షాలు ఆశీర్వాదంతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

గుమ్మఘట్ట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు.

## నేడు మారెమ్మ జాతర

కంబదూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతనంగా మారెమ్మ ఆలయ నిర్మాణ పనులు పూర్తి అవడంతో ఈసందర్భంగా గ్రామస్తులు సమన్వయంతో నేడుమారెమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. సోమవారం పేరూరుడ్యాంలో గంగమ్మపూజ నిర్వహించినా నేడు నూతనఆలయంలో అమ్మవారివిగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి

హిందూపురం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఇటీవల చిలమత్తూరు మండలంలో అత్తాకోడలిపై సామూహిక లైంగిక దాడి జరిగిన ఘటనలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సోమవారం పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ఇంతవరకు అత్యాచార బాధితులను పరామర్శించేందుకు రాలేదని ప్రతిపక్షాలు, ఇతరుల నుండి వస్తున్న విమర్శల నేపథ్యంలో ఎమ్మెల్యే సతీమణి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన అనంతరం ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులో వున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిసింది. ఆర్థిక సాయం ఇచ్చిన విషయం బయటకు వెల్లడించడానికి ఎమ్మెల్యే కార్యాలయం వారు నిరాకరించారు.

## గంట గడిచినా గడప తొక్కని స్వపక్షంలో విపక్షం

### - కోరం లేక గోరంట్ల సర్వసభ్య సమావేశాన్ని నేటికి వాయిదా వేసిన ఎంపిడిఓ

గోరంట్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గోరంట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడ్డ సంఘటన మొదటిసారిగా చోటు చేసుకుంది. గోరంట్ల మండల వ్యాప్తంగా 22 ఎంపిటిసిలు వున్నా నాటి వైసిపి హయాంలో వున్న అన్ని స్థానాలను వైసిపి కైవశం చేసుకుంది. ఈ నేపథ్యంలో నూతన మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడి నాటి నుండి నేటి వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి చేసుకున్నారు. అయితే ప్రసుత్త రాజకీయాల నేపథ్యంలో 15వ సర్వసభ్య సమావేశం అనేక రాజకీయ మలుపులు తిరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శనమే గోరంట్ల పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ప్రమీలమూర్తి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల మీటింగ్ పరిస్థితి అని చెప్పవచ్చు. 2021 సెప్టెంబర్ 24న మొదటి సర్వసభ్య కమిటీ ఏర్పడింది. ప్రధానంగా సొంత పార్టీకి చెందిన 22 మంది ఎంపిటిసిల్లో అధికారిక సమావేశానికి ఆరు మంది మినహా మిగిలిన వారు హాజరు కాకపోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముందస్తు సమాచారం చేరినప్పటికి వారు హాజరు కాకపోవడం వెనుక బలమైన కారణాలే వున్నాయని మేము రావడంలేదని కొందరికి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా 22 మంది సభ్యుల్లో నిబంధనల ప్రకారం ఒన్‌బై థర్డ్ ప్రకారం 8 మంది హాజరైనా అధికారులు కొనసాగించవచ్చు. అయితే ప్రధానంగా రెండు అంశాలపై తీవ్ర చర్చ సాగుతున్నట్లు సామాచారం, ఇందులో ముఖ్యంగా మండల అభివృద్ధి కోసం మండల పరిషత్‌కు వచ్చే నిధులు ఎంపిటిసి సభ్యులకు కేటాయించకుండా ఎంపిపినే సొంత నిర్ణయాలతో పనులు చేసుకుంటున్నారని మాకు గౌరం లేకుండా పోతోందని ఓటేసిన ప్రజలకు సమాధానం చెప్పుకోలేక పోతున్నామని అందుకు నిరసనగా సర్వసభ్య సమావేశానికి మూకుమ్మడిగా డుమ్మా కొట్టినట్లు సమాచారం. మొదట ఎంపిపి ప్రమీలమూర్తి అధ్యక్షతన ఎంపిడిఓ నరేంద్రకుమార్ సమావేశాన్ని ప్రారంభించారు. అయితే ఎంపిపితో పాటు 5 మంది సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరైన నేపథ్యంలో ఎంపిడిఓ అరగంట గడువు ఇస్తూ సమావేశాన్ని వాయిదా వేశారు. అయితే గంట గడిచినా సభ్యులు రాకపోవడంతో సమావేశాన్ని రద్దు చేస్తునాన్మని మరుసటిరోజు మంగళవారం ఉదయం 10.30 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఎంపిడిఓ ప్రకటించారు. సమావేశం వాయిదా అనంతరం ప్రభాతవార్త ఎంపిపి ప్రమీలమ్మను వివరణ కోరగా సభ్యులు హాజరు కాకపోవడం వెనుక కారణాలు నా దృష్టికి కాలేదని తెలిపారు. సమావేశానికి కమ్మవారిపల్లి ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, మల్లాపల్లి మహబూబ్‌సాబ్, పుడగుంట్లపల్లి ఓబుల్‌రెడ్డి, రెడ్డిచెరువుపల్లి లక్ష్మీనారాయణరెడ్డిలు మాత్రమే హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, ఎంపిడిఓ నరేంద్రకుమార్, తహాశీల్దార్ మారుతిప్రసాద్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మండల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశాన్ని వాయిదా వేస్తున్న ఎంపిడిఓ


సమావేశానికి హాజరైన సర్పంచులు, అధికారులు

# ఉరవకొండలోని కొలిమి, రాయంపల్లి లేఅవుట్లకు..

## మంత్రి పయ్యావుల కేశవ్ కాలనీలుగా పేరు పెట్టేందుకు తీర్మాణం..!

**- మద్దతు తెలిపిన 8 మంది టీడీపీ, వైఎస్సార్‌సీపీలోని ఇద్దరు ఎమ్మెల్సీ వర్గీయులైన వార్డు సభ్యులు**
**- వ్యతిరేకించిన 8 మంది వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యులు, గైర్హాజరైన ఇద్దరు ఆ పార్టీ వార్డు సభ్యులు**

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని కొలిమి, రాయంపల్లి లేఅవుట్లకు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేరు పెట్టడానికి ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ తీర్మాణం చేసింది. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ సాధారణ సమావేశం జరుగగా ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ ఎం.నరసింహులు, కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు, పలువురు ఎంపీటీసీలు హాజరయ్యారు. సమావేశం అజెండాలోని కీలక అంశంమైన కాలనీలకు మంత్రి పయ్యావుల కేశవ్ పేరు పెట్టే ప్రతిపాదనపై నాటకీయ పరిణామాల మధ్య ఓటింగ్ కొనసాగింది. ఉరవకొండ లోని నిరుపేద ప్రజల కోసం ప్రస్తుత మంత్రి పయ్యావుల కేశవ్ గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు చొరవచూపి ప్రభుత్వంచే భూ సేకరణ చేయించి హౌసింగ్ ద్వారా ఇళ్లను మంజూరు చేయించారని, నాడు పట్టాలు పొందిన లబ్ధిదారుల విజ్ఞప్తి మేరకు కొలిమి, రాయంపల్లి లేఅవుట్లకు పయ్యావుల కేశవ్ కాలనీ-1, 2గా పేరు పెట్టి స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడానికి తీర్మాణం చేసి అనుమతివ్వాలని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అర్జీపై చర్చ కొనసాగింది. సదురు కాలనీల్లో పేదలకు పట్టాలు పంపిణీకు భూసేకరణ చేసింది దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని మంత్రి పేరు ఎలా పెడతారని వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీంతో కొద్దిసేపు వాదనలు కొనసాగా యి. చివరికి వార్డు సభ్యుల డిమాండ్ మేరకు కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ ఓటింగ్ నిర్వహించారు. దీంతో మంత్రి పేరు పెట్టడానికిగాను అనుకూలంగా టీడీపీ వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, వడ్డే జానకి, కురుబ మాధ వి, పాటిల్ నిరంజ న్‌గౌడ్, చేజాల ప్రభాకర్, మీనుగ రవి, వేల్పుల వాసుదే వుడు, బోయ పద్మా వతితోపాటు వైఎస్సార్‌సీపీలోని ఎమ్మె ల్సీ వై.శివరామిరెడ్డి వర్గీయులైన వార్డు సభ్యులు కురుబ వనజ, ఆర్కాట్ ముస్కెన్ సాబ్ మొత్తం 10 మంది ఓటు వేశారు. ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీకు చెందిన ఉప సర్పంచ్ గండ్లూరి వన్నప్ప తోపాటు దూదేకుల శర్మస్‌వలి, వశికేరి మల్లికార్జున, కణేకల్ షహనాజ్, మడిచేడు భాగ్యమ్మ, సుద్దల మౌనిక, మీనుగ రేణుకమ్మ, గురికాల ఓబులమ్మ మొత్తం 8 మంది ఓటు వేయగా వైఎస్సార్‌సీపీకు చెందిన ఇద్దరు వార్డు సభ్యులు నీలూరు రత్న, గుత్తి భాను బేగం సమావేశానికి గైర్హాజర య్యారు. దీంతో కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు కొలిమి, రాయంపల్లి లేఅవుట్లకు మంత్రి పయ్యావుల కేశవ్ పేరు పెట్టడా నికి తీర్మాణం చేస్తూ స్వాగత ద్వారాల ఏర్పా టుకు అనుమ తులిస్తున్నామని ప్రకటించారు. ఆ తరువాత అజెండా లోని అంశాలపై సమావేశం కొనసాగి ంది. ఈ సమావేశానికి ఎంపీపీతోపాటు వైఎ స్సార్‌సీపీ ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, జి.వన్నూరుసాబ్, బి.జానకి హాజరు కావడం విశేషంగా చెప్పాలి.



హాజరైన సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ ఎం.నర సింహులు, కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్



ప్రతిపాదనకు మద్దతు తెలుపుతున్న తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీకు చెందిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వర్గీయులైన వార్డు సభ్యులు

**ఉప సర్పంచ్ టెండర్ బకాయి డబ్బులు కట్టాలని టీడీపీ వార్డు సభ్యుల ఆందోళన :**

ఉప సర్పంచ్ జి.వన్నప్ప 2020-21లో మేకల గొర్రెల మార్కెట్ టె ండరు దక్కించుకొని పంచాయతీకు నేటికి కూడా బకాయిపడ్డ లక్ష రూపాయలు డబ్బులు చెల్లించలేదని ఆయన ఆ మొత్తం చెల్లించిన తరువాతే సమావేశానికి రావాలంటూ టీడీపీ వార్డు సభ్యులు పంచాయతీ సమావేశం ఆరంభంలోనే ఆందోళనకు దిగారు. టీడీపీ వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, మీనుగ రవి, వేల్పుల వాసుదేవుడు తదితరులు ఈ విషయమై పట్టుబట్టి సమావేశాన్ని అడ్డుకున్నారు. ఉప సర్పంచ్ బకాయి డబ్బులు కట్టి తీరాలని అప్పటి వరకు ఆయన్ను సమావేశాలకు అనుమతించవద్దని సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్‌తో వాదనకు దిగారు. దీంతో గంట పాటు వాదనలు, వాగ్వాదాలు కొనసాగాయి. టీడీపీ వార్డు సభ్యుల డిమాండ్ మేరకు ఉప సర్పంచ్ తాను 3 నెలలలోగా బకాయిపడ్డ డబ్బులు కట్టకపోతే సమావేశాలకు కూడా రానని ఆయనతో లేఖ రాయించి సంతకం పెట్టించగా సమావేశం యధావిధిగా కొనసాగింది.

# అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణాలు చేస్తే ఎవరివైనా తొలగిస్తాం

**- అనుమతుల మేరకే నిర్మాణాలు చేయాలి-అదనంగా చేసినా చర్యలు తప్పవు- నోటీసులు ఇచ్చినా స్పందించనందుకే వెంకటేశులు నిర్మాణాన్ని తొలగించాం - మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ**

కళ్యాణదుర ్గం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ అనుమతులు లేకుం డా అక్రమంగా భవన నిర్మాణాలు ఎవరు చేపట్టినా కఠినంగా చర్యలు తీసు కుంటామని, అక్రమ కట్టడాలను తొలగిస్తామని మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ తెలిపారు. సోమవారం పట్టణంలోని ధర్మవరం రోడ్డులో వెంకటేశులు అనే వ్యక్తి డాక్యుమెంట్లలో ఉన్న సర్వేనెంబర్‌లో కాకుండా వేరే ఇతర సర్వేనెంబర్‌లో మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా భవన నిర్మా ణం చేస్తున్నారని, పలుమార్లు తమ కార్యాలయం నుండి అక్రమ కట్టడాలను నిలిపివేయాలని నోటీసులు ఇచ్చినా ఖాతరు చేయకుండా నిర్మాణాలు కొనసాగించారని మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ విలేఖరులకు వివరణ ఇచ్చారు. అంతేకాకుండా పక్కనున్న వ్యక్తి ప్లాటును కూడా అక్రమించు కుంటున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. కాగా కళ్యాణదుర్గంలో సర్వే చేసిన సంద ర్భంలో కొందరు భవన యజమానులు కింది ఫ్లోరుకు అనుమతులు తీసు కుని, అనుమతులు లేకుండా పై అంత స్తుల భవనాలను నిర్మించు కున్నట్లు తేలిందని, ఇలాంటి భవనాలను కూడా తొలగిస్తామన్నారు. భవన నిర్మాణాల కోసం చట్టపరంగా తీసుకున్న అనుమ తుల మేరకే నిర్మాణాలు చేయాలని, అనుమతులకు మించి నిర్మాణాలు చేస్తే వాటిని అక్రమకట్టడాలు గానే భావించి తొలగిస్తామన్నారు. భవనయ జమానులు అన్‌లైన్‌లోనే అనుమ తులకు ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా ధరఖా స్తు చేసుకున్న వారందరికీ చట్టపరిధిలో అనుమతులు మంజూరు చేస్తామ న్నారు.



అక్రమ కట్టడాన్ని తొలగిస్తున్న దృశ్యం



నిర్మాణాన్ని నేలమట్టం చేసిన దృశ్యం



మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ

**కోర్టులో ఇంజక్షన్ ఉత్తర్వులున్నాయని తెలిపినా కూల్చేశారు-బాధితుని అవేదన**

ధర్మవరం రోడ్డులో కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వుల మేరకే నిర్మించుకుంటున్నట్లు తెలిపినా తన భవనాన్ని తొలగించారని బాధితుడు వెంకటేశులు వాపోతున్నాడు. తాను లావణ్య అనే మహిళ నుండి చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు రిజిష్టర్ పత్రాలు ఉన్నాయని అవేదన వ్యక్తం చేసారు. అయితే పత్రాల మేరకు ఉన్న సర్వే నెంబరులో కాకుండా వేరే సర్వే నెంబర్‌లో భవన నిర్మి స్తున్న అంశంపై బాదితుడు వివరణ ఇస్తూ ధర్మవరం రోడ్డులో చాలా మంది సర్వేనెంబర్ 425-1ఎలోనే నిర్మించినట్లుగానే తాను నిర్మిస్తున్నట్లు వాపోతున్నాడు.

# జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఆమిద్యాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

**-అక్టోబర్ 17న బెంగళూరులో జరిగిన ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన**

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జ్యోతిర మ్మయి, తనుశ్రీ, స్వప్న, అరవిందస్వామి ప్రదర్శించిన హైబ్రీడ్ స్ట్రీట్ లైటింగ్, సోలార్ అగ్రికల్చర్ స్ప్రేయింగ్ రోబోట్ నమూనాలు దేశ రాజధాని ఢిల్లీల్లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్ బండి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. టాటా విండ్ పవర్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న బెంగళూరులో జరిగిన 10 రాష్ట్రాల పునరుత్పాదక శక్తి వైజ్ఞానిక ప్రదర్శన-2024లో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్‌ల నుండి సైన్సు నమూనాలు, క్విజ్, పోస్టర్ మేకింగ్ అనే మూడు విభాగాల్లో 70 సైన్సు నమూనాలు, 55 మంది విద్యార్థులు క్విజ్, 55 మంది విద్యార్థులు పోస్టర్ మేకింగ్‌లో పాల్గొన్నారన్నారు. ఆమిద్యాల జెడ్పీ హైస్కూల్ నుండి ఆయా విభాగాల్లో 10 మంది విద్యార్థులు పాల్గొనగా జ్యోతిర మ్మయి, తనుశ్రీ, స్వప్న, అరవిందస్వామి ప్రదర్శించిన నమూనా ప్రశంసలందుకొని జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైందన్నారు. గత ఏడాది కూడా విద్యార్థులు ప్రదర్శించిన ఒక నమూనా జాతీయ స్థాయికి ఎంపికైందని వివరించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, రేణుక, పద్మజ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరులో టాటా విండ్ పవర్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ఆమిద్యాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు



సాధించిన పతకాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

# సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై వార్డు ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు వార్డు కౌన్సిలర్లు మండల కన్వీనర్లు, టిడిపి ముఖ్య నాయకులకు సోమవారం పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంటే అది కేవలం గుర్తింపు మాత్రమే కాదని ఒక కుటుంబానికి భరోసా లాంటిదన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రెండేళ్లపాటు రూ.2 లక్షల వరకు భీమా సౌకర్యం ఉండేదని, దానిని 5 లక్షలకు పెంచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. కుటుంబ పెద్ద దురదృష్ట వశాత్తు ప్రమాదంలో మరణిస్తే వారి పిల్లల చదువులు, ఇతర సౌకర్యాలపై ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. రూలక్ష చెల్లిస్తే, శాశ్విత సభ్యత్వం ఉంటుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధంగా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. సభ్యత్వ నమోదుపై ప్రతి నాయకుడు గ్రామాల్లో కార ్యకర్తలకు విస్తృతంగా అవగా హన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన లబ్ధిదా రు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర ్మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్, మహబూబ్‌బాషా, టిడిపి నాయ కు లు మనోహర్‌నాయుడు, బాబుద్దీన్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# .ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం. - ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసి ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిలు వినతులు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో దాదాపు 228 మందికిపైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొంత మంది ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. వినతి పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి ప్రభుత్వ శాఖలకు పంపుతామ న్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నాయన్నారు. పింఛ న్‌ను మంజూరు చేయాలని, ఇళ్ల బిల్లులు అందించాలని, తాగునీరు, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందించి నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన దశల వారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణాకర్ సబ్ రిజిస్ట్రార్ నరసింహమూర్తి, ఎంపిడిఓ సోనీబాయి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో సమ స్యలను వినతుల రూపంలో స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అదుపు తప్పిన శాంతి భద్రతలు

**- అనంత వెంకటరామిరెడ్డి విమర్శ**

అనంతపురం సిటీ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుండటంతో శాంతి భద్రతలు అదుపు తప్పాయని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. తన నివాసంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని విమర్శించారు. నాలుగు నెలల కూటమి పాలనలో 74 మంది మహిళలు చిన్నారులపై అత్యాచార ఘటనలు జరిగాయంటేనే పోలీసు వ్యవస్థ నిర్వీర్యం ఏస్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో బాలికపై అత్యాచారం జరిగినా నేటికీ చర్యలు తీసుకోలేదంటే మహిళలపట్ల చిన్నారులపట్ల వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో హోం మంత్రిగా ఒక మహిళ ఉన్నప్పటికీ మహిళలపై దాడులు, ఆకృత్యాలు జరుగుతుంటే హోం మంత్రి ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. కూటమి నేతలు శాంతి భద్రతల గాలికి వదిలేసి వైసీపీ నేతలపై దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు పరిమితం అయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నడుపుతూ పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్‌పోసి హత్య చేయడం, నంద్యాల జిల్లా మ ఉచ్చుమర్రిలో చిన్నారిని హత్య చేసి కాలువ లో పడేసినా నేటికీ ఆచూకీ లేకపోవ డం, చిలమత్తూరులో అత్తా కోడళ్లపై అత్యాచారం వంటి ఘటనలు రాష్ట్రంలోని శాంతి భద్రతల వైఫల్యానికి మచ్చుతునకగా నిలుస్తున్నాయ న్నారు. గతంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ దిశ చట్టాన్ని, దిశ పోలీస్‌స్టే షన్లను తీసుకొచ్చారన్నారు. నేడు దిశ చట్టం, దిశ పోలీస్‌స్టేషన్లు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేసి మ హిళలకు, చిన్నారు లకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

# రైతుల అభ్యున్నతికి కృషి - ఉత్తరకాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు

పామిడి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఉత్తరకాలువ కింద సాగులో పంటలకు నీటిని అందిం చడానికి గార్లదిన్నె మండలం పెనకచర్ల డ్యాం నుంచి సోమవారం గుంతకల్లు ఎమ్మెల్యే గ ఉమ్మనూరు జయరాం ఉత్తర కాలువకు 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక పథకాలను అమలు చేస్తుందని ఫలితంగా వారంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ రైతులు సాగు చేసిన పంటల్లో అధిక దిగుబడులను సాధజంచేలా ప్రభుత్వం పట్టుపడుతోందని ఈ క్రమంలో రైతాంగానికి కావాల్సి న పరికరాలకు అందజేస్తూ సాగుకు అవసరమయ్యే విత్తనాలకు సబ్సిడితో అందజేస్తూ ఏయే పంటలకు ఏయే మందులను పిచికారి చేయాలి, దిగుబడులను ఎలా సాధించాలో వ్యవసాయ యంత్రాంగం ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందిస్తుండటం శుభ పరిణామం అన్నారు. పెనకచర్ల డా ్యం నుంచి ఉత్తరకాలువకు నీటిని విడుదల చేయటం ద్వారా కాలువ కింద సాగులోని 13వేల ఎకరాల పంటలకు నీటిని అందిం చినట్లైందన్నారు. టిడిపి పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, నాయకులు ముసలిరెడ్డి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొమ్మామోహన్, పాళ్యం నారా యణస్వామి, జనసేన పార్టీ బిజెపి కన్వీనర్లు ధనుంజయ, అంజినాయక్, ఆయా పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



పెనకచర్ల డ్యాంలో జల పూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ఉత్తరకాలువవరకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# అనంత వెంకటరామిరెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

**- రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత వైసిపికి లేదు - మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత రైతులే - లోఫర్, జోకర్ ఎవరో తెలుసుకో గోరంట్ల మాధవ్ - టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి మీడియా సమావేశం**

అనంతపురం అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

.రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీ నాయకులకు కానీ, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డికి కానీ లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడు తూ.. వెంకటరామిరెడ్డికి రైతులు ఇప్పుడే గుర్తుకొచ్చారా అని నిలదీశారు. ఏరోజైనా మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి పట్టించు కున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్ట మొదటి ఆలోచించిన రైతుల గురించేనన్నారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాలువను 1800 క్యూసెక్కుల నుంచి 3500 క్యూసెక్కుల వరకు పెంచేందుకు డిపిఆర్ కూడా సిద్ధం చేస్తారన్నారు. రైతు లకు వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిలు వాటిని కూడా మేమే చెల్లిస్తు న్నామన్నారు. ఇప్పటికే రైతులకు ఇవ్వాల్సి న 1400 కోట్ల రూపాయలు మా ప్రభుత్వం చెల్లించిందన్నారు. మీ హయాంలో ఒక్క రైతుకు కూడా డ్రిప్ ఇవ్వ లేదని, కనీసం డ్రిప్ కంపెనీలకు ఉన్న బకాయిలు కూడా చెల్లించలే దన్నారు. మేము అధికారంలోకి రాగానే 35000 హెక్టార్లకు పైగా డ్రిప్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రైతుల గురించి మాట్లాడే తప్పుడు ఒకసా రి గుండె మీద చేయి వేసుకుని మాట్లాడాలని దగ్గుపాటి హితవు పలికారు.

**లోఫర్, జోకర్ ఎవరో తెలుసు గోరంట్ల మాధవ్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపి గోరంట్ల మాదవ్ తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఎవరు లోఫర్, ఎవరు జోకర్ ప్రజలకు బాగా తెలు సునని, అందుకే వారిని పక్కన పెట్టారని కామెంట్ చేశారు. కనీసం ఎంపి టికెట్ కూడా తెచ్చుకోకుండా చివరికి జోకర్ లా గోరం ట్ల మాదవ్ మారిపోయారని చురకలంటించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాన్ లాంటి వ్యక్తుల మీద అనుచితంగా మాట్లాడితే ఫేమస్ కావచ్చు అన్న ఉద్దేశ్యంతోనే గోరంట్ల మాధ వ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, జిల్లా పార్టీ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

# ప్రజా సమస్యల పరిష్కారవేదిక అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ్‌శర్మ, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయా ధికారి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 363 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి లబ్దిదా రున్ని సంప్రదించి నాణ్యత కలిగిన పరిష్కారం చూపించడం అధికారుల బాధ్యతన్నారు. గడువులోపు ఎలాంటి పెండింగ్ వుంచకుండా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని యల్లనూరు ఇసుక రీచ్ 16వతేదీన మొదలు పెట్టాల్సి వున్న మొదలు పెట్టలేదని వెంటనే మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని మైన్స్ డిడిని ఆదేశించారు. అలాగే రచ్చుమర్రి ఇసుక రీచ్ కూడా చేయించేలా చూడా లన్నారు. పిఏసిఎస్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను అక్టోబర్ 31లోపు ఖచ్చిత ంగా పూర్తి చేయాలని డిసిసిబి సిఇఒను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు వంద శాతం ఈ ఆఫీస్‌లో ఫైల్స్ పంపించాల న్నారు. దిశ సమావేశానికి సంబంధించి అన్ని శాఖల జిల్లా అధికారులు వారి పరి ధిలోని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలు సిద్ధంగ చేసి వుంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునా యు డు, జెడ్‌పిసిఇఓ వెంకటసుబ్బయ్య, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఎన్టిఆర్ వైద్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కు మార్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ప్రభుత్వాసుపత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, డివిఇఓ వెంకట రమణనాయక్, ఏపిఎస్ఆర్టీసి ఆర్ ఎం సుమంత్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమా ర్, ఎల్‌డిఎం నరసింగరావు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరి ంటెండెంట్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# గ్రామాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

గ్రామ అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని టి.వీరాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై గ్రామంలో 15లక్షల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం క్రింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిం దని, రోడ్డు లేక డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధిపై దృష్టి సారించి మండల వ్యాప్తంగా 19 గ్రామ పంచాయితీల్లో 540కిలోమీటర్ల సీసీ రోడ్డుకు గాను రెండు కోట్ల 64లక్షల వ్యయంతో 64పనులను గుర్తించి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎంఆర్ఎఫ్ హనుమంతు, హనుమంతరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బట్టి తిప్పేస్వామి, పిఆర్‌డిఈ సుధాకర్‌నాయక్, జేఈ మునిస్వామి, ఎంపిడిఓ కొండన్న, వెలుగు ఏపీ గోవిందప్ప, ఉపాధి హామీ ఏపీఓ విజయభారతి, గ్రామదట్ల సర్పంచ్ రాజశేఖర్, చందం సర్పంచ్ వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్‌బి వంక హేమ్లానాయక్, కాటా వెంకటేశులు, కదరంపల్లిన్న సోమశేఖర్, జుంజురాంపల్లి వీరేష్‌స్వామి, టి.వీరాపురం మాజీ సర్పంచ్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలవ

## సిసిరోడ్డు నిర్మాణమునకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

కణేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సోమవారం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు కష్టాలన్నీ అనుభవించి విసుగెత్తి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడంతోనే పల్లెల్లో పండుగ మొదలైందని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు శ్రీఈశ్వర దేవాలయం దగ్గర రూ.20లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. కూటమి ప్రభుత్వంతో ప్రజల కష్టాలు తీరి పల్లెల్లో అభివృద్ధి అవుతానే పట్టణాలు అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలలో రోడ్లు అద్వాన స్థితిని చూసి స్పందించిన కూటమి నాయకులు అభివృద్ధి పల్లెల నుంచే ప్రారంభం కావాలని పల్లె పండుగతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, నాయకులు ఆనంద్‌రాజులు, శరబన్నగౌడ, గాజుల నారాయణ, గాజుల విజయ్‌కుమార్, గాజుల శ్రీనివాసులు, యల్లప్ప, క్రిష్టప్ప, అశోక్ కుమార్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ